ప్రజాజ్యోతి
బుధవారం 06 మే 2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



- కేంద్ర నిబంధనలు అడ్డంకిగా ఉన్నా అన్‌లోడింగ్‌లో జాప్యం వద్దు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- రైతు సుభిక్షమే ప్రభుత్వ సంకల్పం: జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, మే5 (ప్రజాజ్యోతి):**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, యాసంగి (రబీ) 202526 వరి ధాన్యం కొనుగోళ్లను ఎక్కడా జాప్యం లేకుండా వేగవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ 2

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు

### కలెక్టర్ చిత్ర మిశ్రా



**కరీంనగర్ టౌన్, మే 5 (ప్రజాజ్యోతి )**

కరీంనగర్ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని డిఎంఎసి చైర్ పర్సన్,జిల్లాకలెక్టర్ చిత్ర మిశ్రా తెలిపారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర సమాచార శాఖ జీవో మార్గదర్శకలను పాటిస్తూ అర్హులైన జర్నలిస్టులందరినీ గుర్తించాలని కమిటీ సభ్యులకు సూచించారు.



## గంభీరావుపేటలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన

- ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి
- ప్రధాని మోడీకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి

**గంభీరావుపేట, మే -05 (ప్రజా జ్యోతి);**

గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున మాజీ ఎమ్మెల్యే పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటక మృత్యుంజయం బయోగ్యాస్ ప్లాంట్ భూమి పూజ శంకుస్థాపనకు మంత్రులు బట్టి విక్రమార్క, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, రాష్ట్ర వర్క్ బోర్డ్ చైర్మన్ అహ్మతుల్లా హుస్సేన్, పాల్గొని భూమి పూజ చేశారు అనంతరం శిలాఫలకం ఆవిష్కరించారు. మంత్రులు మాట్లాడుతూ,

**బయోగ్యాస్ ప్లాంట్ ద్వారా రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతుంది అని,**

పెట్రోల్, డీజిల్ కొరత ను అధిగమించడానికి, గ్యాస్, సిఎన్జి, ఎలక్ట్రిక్ లాంటి ఉపయోగంలో భాగంగా ఇలాంటివి వాడుకోవచ్చని.. వ్యవసాయ రంగానికి ఉపయోగ పడేవి అన్ని విధాలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని, ప్రాంత వాసులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశ్యంతో బయోగ్యాస్ ప్లాంట్ కి భూమి పూజ చేయడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో పరి

**శ్రమలు ముఖ్య పాత్ర వహిస్తాయి..**

మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా గ్యాస్ ధరలు పెంపు చూసాం...మరి రేపో ఎల్లుండో పెట్రోల్ ధరలు కేంద్ర ప్రభుత్వం పెంచవచ్చని, గడ్డి తో కూడా గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నాం 2

## ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ వేగవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- పంట కొనుగోళ్లు, నిల్వలు, రవాణాపై సమగ్ర సమీక్ష
- వేడిగాలుల నేపథ్యంలో కేంద్రంలో అవసరమైన సదుపాయాలు కల్పించాలి*



**పెద్దపల్లి ప్రతినిధి, మే 05 ప్రజా జ్యోతి;**

ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* తెలిపారు. మంగళవారం *ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ ఐకేపీ , మంథనిలోని గంగపురి ఐకెపి కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* పరిశీలించారు. 8



## తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

**పెద్దపల్లి ప్రతినిధి, మే 05 ప్రజా జ్యోతి;**

వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* తెలిపారు.మంగళవారం సమగ్ర జిల్లా కలెక్టరేట్‌లో తాగునీటి సరఫరా, వేసవి యాక్షన్ ప్లాన్‌పై *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,* మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాలో ఎక్కడైనా అంతరాయం 2

## ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం



**గంభీరావుపేట, మే -05 (ప్రజా జ్యోతి)**

గంభీరావుపేట మండల కేంద్రానికి డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత & వస్త్ర పరిశ్రమ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్యం శాసన వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, వక్ఫ్ బోర్డు రాష్ట్ర చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం మంగళవారం హాజరు కాగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పుష్ప గుచ్చం అందించి.. స్వాగతం పలికారు. 2

## గంభీరావుపేటకు చేరుకున్న డిప్యూటీ సీఎం, మంత్రులు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



**గంభీరావుపేట మే 5 (ప్రజా జ్యోతి);**జిల్లా పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గంభీరావుపేట మండలకేంద్రానికి చేరుకోగా.. జిల్లా కలెక్టర్ఎస్పీ మహేష్ బి గితే పుష్పగుచ్చం అందజేసి.. స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ పాల్గొన్నారు.

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను ఆదేశించారు. మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి వారు పాల్గొన్నారు.

**సంక్షేమమే మా లక్ష్యం - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్:**

సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, గత ఏడాది ఎదురైన సమస్యలను అనుభవంగా తీసుకుని ఈ సంవత్సరం ధాన్యం కొనుగోళ్లను అత్యంత విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.. రైతు సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.



**అడ్లూరి లక్ష్మణ్ కీలక ఆదేశాలు: అన్‌లోడింగ్ వేగవంతం:**

కేంద్ర నిబంధనల వల్ల అడ్డంకులు ఉన్నప్పటికీ, రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్‌లోడింగ్‌లో జాప్యం జరగకుండా చూడాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. సమస్యలతో రైతులను మిల్లుల వద్ద నిరీక్షించేలా చేయవద్దని, అధికారులు మిల్లర్లతో చర్చించి పరిష్కరించాలని హెచ్చరించారు.

**మొక్కజొన్న రైతులకు భరోసా:**

మొక్కజొన్న రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 5,000 కోట్ల ఆర్థిక భారాన్ని భరిస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని తెలిపారు.

**అందుబాటులో ఉంటా:**

జిల్లా మంత్రిగా మిల్లర్లు, రైతులు, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యాల సమస్యలన్నీ తనకు తెలుసని, సీజన్ ముగిసే వరకు తాను నిత్యం జిల్లాలో అందుబాటులో ఉండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

**క్షేత్రస్థాయి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్:**

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటి వరకు 440 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు.ప్రత్యామ్నాయ మార్గాలు: జిల్లాలో లారీల కొరత ఉంటే అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను, హమాలీల కొరత ఉంటే ఉపాధి హామీ కూలీలను వినియోగించుకోవాలని సూచించారు.

**వర్షా ల ముప్పు:**

అకాల వర్షాల సూచన ఉన్నందున, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచుకోవాలని, మిల్లుల వద్ద సమస్యలు ఉంటే వెంటనే వేరే మిల్లులను కేటాయిస్తామని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్ఓ జితెందర్ రెడ్డి, జితేంద్ర ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, రైతు నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి నియోజకవర్గాలలో వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా కొరకు కీలక నిర్ణయం తీసుకుంటూ, మొత్తం రూ. 30.05 కోట్ల అంచనా వ్యయంతో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక , ఈ సందర్భంగా పలువురు మంత్రులు మాట్లాడుతూ,ఇంధన శాఖ మంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా 10 నూతన 33/11KV విద్యుత్ ఉపకేంద్రముల శంకుస్థాపన, ఒక ఉపకేంద్రం ప్రారంభోత్సవం చేశారు. ఈ సబ్‌స్టేషన్ల ద్వారా సుమారు 25,785 మందివినియోగదారులు ప్రత్యక్షంగా లబ్ధి పొందనున్నారు.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. 99రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతి ఒక్కో శాఖ ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు.

జూన్ 15 కల్లా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో మైనర్ రిపేర్లు, తాగునీరు, రన్నింగ్ వాటర్ సౌకర్యాలు పూర్తి కావాలని గడువు విధించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు నిధుల కొరత లేదని, పెండింగ్‌లో ఉన్న డైట్ ఛార్జీలను ఇప్పటికే క్రమబద్ధీకరించామని, ఇకపై ప్రతి నెలా బిల్లులు చెల్లిస్తామన్నారు.



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ప్రత్యేక దృష్టి పెట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. సిరిసిల్ల నేతన్నల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అధికారంలోకి రాగానే రూ. 300 కోట్ల బకాయిలను విడుదల చేశామని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ. ఐదు లక్షల నిధులు మంజూరు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రతి వారం బిల్లులు చెల్లించడం జరుగుతుందని వివరించారు. ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ముందు ఉన్న సందర్భంగా జిల్లా అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. రాష్ట్రంలో మొత్తం కోటి 15 లక్షల కుటుంబాలు ఉండగా, కోటి ఆరు లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని, అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు.ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కిందప్రజా సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. వస్త్ర పరిశ్రమ కు పూర్తి మద్దతుగా ఉండాలని స్పష్టం చేశారు. ఎక్కడా సమస్య ఉండవద్దని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తుందని వెల్లడించారు.

**పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని సూచించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ, బీడీ పరిశ్రమ, మత్స్య పరిశ్రమ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.కొనుగోలు సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామనివెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎన్ పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఎస్పీ మహేష్‌బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన



(మొదటి పేజీ తరువాయి)

పంట మార్పిడి తో కూడా రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని,. బయోగ్యాస్ ద్వారా ఈ ప్రాంత యువతకి ఉపాధి అవకాశాలు కలుగుతాయి అని అన్నారు. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్ట్ కి జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదు, ప్రధాని మోడీ రాబోతున్నారు, జాతీయ ప్రాజెక్టు హోదా ఇవ్వాలి, బీజేపీ నాయకులు కల్లిబొల్లి మాటలు చెప్ప వద్దని అన్నారు.ఎక్కువ కాలం రైతులకు ఆదాయం వచ్చే విధంగా బయో గ్యాస్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పి ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేశాక కేంద్రం కొనుగోలు చేయడంలేదు అని,ఓ పక్క కేంద్రం ఎంఎస్పీ ప్రకటిస్తూ మరోపక్క కొనుగోలు చేయకపోవడం రైతులను మోసం చేయడం జరుగుతుంది.కేంద్రం ఇప్పటి వరకు రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఇవ్వలేదు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే, ఆర్డిఓ వెంకటేశ్వర్లు, అదే రేపు ఎస్పీ చంద్రయ్య ,డీఎస్పీ నాగేంద్ర చారి, గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొమిరిశెట్టి విజయ తిరుపతి, జుబేర గౌసుద్దిన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, మల్లికార్జున అధ్యక్షుడు హమీద్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఆన్లైన్ అప్లికేషన్ ను,క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరితగతిన కార్డులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలోఅసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, సిబ్బంది ఉషారాణి,అయేషా,అక్రిడిటేషన్ కమిటీ మెంబర్లు గాండ్ల శ్రీనివాస్, రావుల సత్యనారాయణ, యాకయ్య, మహమ్మద్ అబ్దుల్ ఆషాద్,ప్రమోద్ కుమార్,శశిధర్, విజేందర్ రెడ్డి,రాధా కృష్ణ,తదితరులు పాల్గొన్నారు...



# తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కలిగితే వెంటనే స్థానిక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు నీటి కొరతతో ఒత్తిడికి గురికాకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త గృహ కనెక్షన్లను గ్రామ పంచాయతీ నిధుల ద్వారా వేగంగా మంజూరు చేయాలని



తెలిపారు. పైప్‌లైన్ లీకేజీలను వెంటనే మరమ్మతు చేసి నీటి వృథా నివారించాలన్నారు. ఓ హెచ్ఎస్ఆర్ (OHSR) ట్యాంకుల చిన్నపాటి మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ హౌసింగ్ పథకం పురోగతిని వేగవంతం చేయాలని, లబ్ధిదారులందరిని సంప్రదించి గృహ నిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలని తెలిపారు. నిర్మాణ పురోగతిని బట్టి బిల్లులు చెల్లించడంతో పాటు అవసరమైన నమోదు వివరాలను సమయానుసారం నమోదు చేయాలని ఆదేశించారు .ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణ చంద్రర్, ఇంట్రా ఈఈ శ్రీనివాస్, పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపీడీవోలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# గోదావరి తీరంలో దొంగల బైక్ లభ్యం: కరీంనగర్ దోపిడీ ముఠా కోసం గాలింపు

**జగిత్యాల క్రైమ్, మే5 (ప్రజాజ్యోతి):** కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపి భారీ చోరీకి పాల్పడ్డ దొంగల కోసం పోలీసులు వేట ముమ్మరం చేశారు. ఈ క్రమంలో జగిత్యాల జిల్లా ధర్మపురిలోని గోదావరి పుష్కర ఘాట్ సమీపంలో అనుమానాస్పద స్థితిలో ఉన్న ఒక బైక్, హెల్మెట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



**• మహారాష్ట్రకు పరార్?**

దొంగలు తమ బైక్ (పల్సర్ TS 09 FG 6876), హెల్మెట్‌ను గోదావరి తీరంలోని ఇటుక బట్టీల వద్ద వదిలి వేసి, నది మార్గం ద్వారా లేదా ఇతర వాహనాల్లో మహారాష్ట్రకు పారిపోయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుల ఆచూకీ కోసం బీర్‌పూర్ ధర్మపురి ప్రధాన రహదారుల్లోని సీసీటీవీ ఫుటేజ్లను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ధర్మపురికి రెండు బైకులపై ఐదుగురు వ్యక్తులు వచ్చినట్లు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయింది. సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పెంచిన పోలీసులు, క్లూస్ టీమ్ సహాయంతో బైక్ ఆధారాలను సేకరిస్తున్నారు.బీహార్ ముఠా హస్తం ఈ దోపిడీలో బీహార్‌కు చెందిన అంతర్రాష్ట్ర ముఠా ప్రమేయం ఉన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.కరీంనగర్ సీసీఎస్ సీఐ ప్రకాష్, ధర్మపురి సీఐ రాంనరసింహారెడ్డి మరియు క్లూస్ టీమ్ సీఐ శ్రీధర్ లు ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరిస్తున్నారు. దొంగలు గోదావరి దాటి వెళ్లారా లేక సమీప ప్రాంతాల్లోనే ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. నిందితుల ఆచూకీ తెలిపిన వారికి పోలీసులు రూ. 1 లక్ష బహుమతిని కూడా ప్రకటించారు.



## ఎల్లమ్మ పట్నాల కార్యక్రమంలో జీవన్ రెడ్డి, వసంత

**బీర్ పూర్, మే5, ప్రజా జ్యోతి:** సారంగాపూర్ మండలం గణేష్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ఎల్లమ్మ పట్నాల కార్యక్రమంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులతో కలిసి వారు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తేలు రాజు, సాగి సత్యం రావు, శ్రీను, దుర్గయ్య, చిరంజీవ రావు, ప్రేమానందరం, చంద్ర రెడ్డి, రాజి రెడ్డి, తిరుపతి మరియు గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ వైఫల్యాలతో రైతుల కడుపు మండుతోంది..

**జగిత్యాల టౌన్, మే4 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

**ధాన్యం కొనుగోళ్లలో అట్టడుగున ప్రభుత్వం:**

ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వానికి కనీస ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రైతులు రోడ్డెక్కారని మండిపడ్డారు. గతేడాది జగిత్యాలలో 1.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తే, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం 20 వేల క్వింటాళ్లు మాత్రమే సేకరించడం దారుణమన్నారు.

**ప్రజా పాలన కాదు.. ప్రజల కష్టాల పాలన:**

జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ.. పెన్షన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడం, యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టడమేనా మీ 'ప్రజా పాలన' అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను నమ్మించి కాంగ్రెస్ వంచించిందని, అందుకే ఇప్పుడు ప్రజలంతా "రేవంత్ పోవాలి కేసీఆర్ రావాలి" అని అంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ వల్లే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.స్థానిక ఎమ్మెల్యే తీరుపై విమర్శలు:స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తీరును తప్పుబడుతూ.. బీఆర్ఎస్ పార్టీ పెట్టిన భిక్షతోనే ఆయన మూడుసార్లు ఎమ్మెల్యే టికెట్ పొందారని వసంత సురేష్ గుర్తుచేశారు. కల్లాల్లో ఉన్న వడ్లను వెంటనే కొనుగోలు చేసి రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి.నిల్వ ఉన్న మొక్కజొన్నను తక్షణమే సేకరించాలి.బ్యాంకుల ద్వారా రైతుల ఆస్తుల జప్తును వెంటనే ఆపాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగిత్యాల కలెక్టరేట్‌లో ఏసీబీ కలకలం



**జగిత్యాల క్రైమ్, మే5 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో మంగళవారం ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో కార్యాలయానికి చేరుకున్న ఏసీబీ బృందం, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది.

• పాత కేసుల విచారణ: గతంలో ఈ శాఖలో పనిచేసిన ఒక ఉన్నతాధికారిపై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నట్లు సమాచారం. ఆ అధికారికి సంబంధించిన ఫైళ్లను అధికారులు ప్రత్యేకంగా వెరిఫై చేస్తున్నారు.

• రికార్డుల సీజ్?: కార్యాలయంలోని కీలక పత్రాలు, నగదు నిల్వలు మరియు పథకాలకు సంబంధించిన రికార్డులను అధికారులు తమ ఆధీనంలోకి తీసుకుని విచారిస్తున్నారు.

• జిల్లాలో చర్చనీయాంశం: ఇప్పటికే సంక్షేమ శాఖపై పలు విమర్శలు వస్తున్న తరుణంలో, నేరుగా కలెక్టరేట్ లోనే ఏసీబీ తనిఖీలు చేపట్టడం జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది.

మంగళవారం రాత్రి వరకు ఈ తనిఖీలు కొనసాగే అవకాశం ఉందని, సోదాలు పూర్తయిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

## సెన్సస్–2027 శిక్షణ విజయవంతం



**కొడిమ్యాల,మే 05,(ప్రజాజ్యోతి):** సెన్సస్-2027 కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు నిర్వహించిన బ్యాచ్-1, బ్యాచ్-2 శిక్షణ కార్యక్రమాలు మండలంలోని పూడూర్ జెడ్పి హైస్కూల్లో విజయవంతంగా పూర్తయ్యాయి.మూడో రోజు శిక్షణలో భాగంగా ఎన్యూమరేటర్లు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ తర్ఫీదు పొందారు. ప్రజలను ప్రత్యక్షంగా ప్రశ్నించడం, సమాచారం సేకరణ విధానాలపై శిక్షణ ఇచ్చారు.జగిత్యాల జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ శిక్షణ శిబిరాన్ని సందర్శించి నిర్వహణను పరిశీలించారు. ఖచ్చితమైన డేటా సేకరణతో సెన్సస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. తహసీల్దార్ నరేష్, ఛార్జ్ అధికారి మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని, ప్రతి గణకుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

## వడ్ల కేంద్రాల్లో జీవన్ రెడ్డి, వసంత పర్యటన

**బీర్ పూర్, మే5, ప్రజా జ్యోతి:** సారంగాపూర్ మండలంలోని బట్టపల్లి, పోతారం గ్రామాలలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేలు రాజు, సాగి సత్యం రావు, బైరి మల్లేశం, దుర్గయ్య, చిరంజీవ రావు, ప్రేమానందరం, చంద్ర రెడ్డి, తిరుపతి, రాజ్ రెడ్డి పాల్గొన్నారు.





## అగ్నిప్రమాద బాధితులకు జీవన్ రెడ్డి భరోసా

**బీర్ పూర్, మే5, ప్రజా జ్యోతి:** సారంగాపూర్ మండల కేంద్రంలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పరామర్శించారు. గత శుక్రవారం అర్ధరాత్రి యాదరవేణి భూమయ్య ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి ఇల్లు పూర్తిగా ధ్వంసమైన విషయం తెలిసిందే. బాధితుడు భూమయ్య పరిస్థితిని చూసి చలించిన జీవన్ రెడ్డి, మానవతా దృక్పథంతో తక్షణ సహాయంగా కొంత నగదును అందజేశారు. అనంతరం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. రైతులు ఇబ్బంది పడకుండా ప్రతి గింజను సేకరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, సత్యం రెడ్డి, కొక్కు గంగారాం, మధుసూదన్, బీఆర్ఎస్ కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులపై అవగాహన



**ఎండపల్లి, మే 5, ప్రజా జ్యోతి** ఎండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో జగిత్యాల జిల్లా సహాయ కార్మిక అధికారి అనిల్ కదం నేతృత్వంలో స్థానిక సర్పంచి మారం సునీత అధ్యక్షతన కార్మికులకు కార్మిక హక్కుల గురించి లేబర్ కార్డు యొక్క ఉపయోగాల గురించి వివరిస్తు, ప్రతి భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వ ఫలాలను అందిపుచ్చుకోవాలన్నారు, ఈ సందర్భంగా వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ,ఎండపల్లి మండల బిజెపి మండల కార్మిక విభాగం అధ్యక్షుడు సిగిరి ఆనంద్ ఉపాధి హామీ సహాయకులు కళావతి బిఆర్ఎస్ నాయకులు గౌరీ చిరంజీవి దాసరి మల్లేష్, భవన కార్మికులు ఉపాధి కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది,



## ధర్నా పేరిట రాజకీయ డ్రామా

**కొడిమ్యాల,మే 05,(ప్రజాజ్యోతి):**

రాజకీయ లబ్ధికోసమే అమాయక రైతులను రెచ్చగొట్టి ధర్నాలు చేయించడం సమంజసం కాదని టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వ హయాంలో వరి ధాన్యం కొనుగోళ్లపై కొండగట్టు అంజన్న సాక్షిగా చర్చకు సిద్ధమని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు సవాలు విసిరారు. అప్పట్లో సాగునీరు, ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు తరచూ రోడ్లపైకి రావాల్సి వచ్చేదన్నారు.ప్రస్తుతం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రైతులకు సకాలంలో నీరందిస్తూ, ధాన్యం కొనుగోళ్లు నష్టం లేకుండా నిర్వహిస్తున్నారని తెలిపారు.జీవన్ రెడ్డితో తమకు దీర్ఘకాల అనుబంధం ఉందని, అనుభవజ్ఞుడైన నాయకుడు ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా తన హోదాకు తగిన విధంగా వ్యవహరించాలని సూచించారు.బీఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలివేరి నారాయణ,సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొండూరి రాజేష్, ప్యాక్స్ మాజీ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్,రామకిష్టాపూర్ సర్పంచ్ నెరేళ్ల మహేష్,నాయకులు జమాలపూరి రాజేందర్,తాళ్లపల్లి అంజయ్య గౌడ్,మ్యాకల మల్లేశం,చిర్ర చింటు,అంతడుపుల జలెందర్,అనుమండ్ల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మంత్ర సానుల దినోత్సవం

**వేములవాడ,మే.5:ప్రజాజ్యోతి.** అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం మే 5వ తారీఖున ప్రపంచవ్యాప్తంగా 50 దేశాలు జరుపుకొనుచున్నవి ఈ సందర్భంగా వారి సేవలకు కృతజ్ఞతలు మంత్రసానులు ప్రస్తుత కాలంలో మిడ్ వైఫ్ లేదా నర్సులు అంటాం వీరు గర్భవతులను నవజాత శిశువులను పరిరక్షణ చేయుటలో ఆరితేరినవారు అంతర్జాతీయంగా 1992 నుండి వాల సేవలు గుర్తింపుగా అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం 50 దేశాల్లో జరుపుకుంటున్నారు ముఖ్య ఉద్దేశ్యము వారు గర్భవతుల మరియు శిశువుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించి సంరక్షించి కాపాడుటే ముఖ్య ఉద్దేశం ప్రపంచవ్యాప్తంగా వైద్యం బాగా ప్రాచుర్యం లేని కాలంలో గ్రామాల్లో ఒక్క అనుభవగ్యూరాలైన మహిళ పురుడు పోసేది గర్భవతులకు నొప్పులు వచ్చేట ప్పుడు దగ్గర ఉండి ధైర్యం చె ప్పుచు పురుడు పోసేది ప్రస్తుత కాలంలో హాస్పి టల్ యందు నర్సులుగా (మిడ్వైఫ్) సేవలు అందిస్తున్నారు వారికి గుర్తింపు గా ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్స వం జరుపుకుంటున్నాం

## కన్నాలలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**మంథని, మే 05 (ప్రజాజ్యోతి):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వా విద్యాలయం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మంథని మండలం కన్నాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ రాకేష్, డాక్టర్ రవళి పాల్గొని రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అధిక యూరియా వాడకాన్ని తగ్గించాలని, అవసరానికి మించి పురుగుమందు వాడటం వల్ల జరిగే నష్టాలను రైతులకు క్షుణ్ణంగా వివరించారు. విశ్వవిద్యాలయం నుండి రూపొందించిన వివిధ రకాల వరి వంగడాల గురించి వివరించి వాటి యొక్క లాభాలను రైతులకు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవంతి, గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మధుకర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కందికట్కూర్ గ్రామ సర్పంచ్ కి సన్మానం



**ఇల్లంతకుంట మే 5(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండ లంలోని కందికట్కూర్ గ్రామ నూతన సర్పంచిగా గెలుపొందిన విజయమ్మని వారి కుమారుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు రావుని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరిం చి శుభాకాంక్షలు తెలిపిన కందికట్కూరు గ్రామ ప్రముఖులు రిటైర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కనుకయ్య గోలి గోపాల్ రెడ్డి రాచకొండ సత్యనారాయణ తాళ్లపల్లి శంకరయ్య తాళ్ల పెల్లి సాయిలు గౌడ్ లు పాల్గొన్నారు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి రాష్ట్రంలోనే మన గ్రామం పేరు నిలిచేలా చూడాలని అభివృద్ధిలో, జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి ఉత్తమ స్థాయిలో నిలవాలని వారు కోరారు. ఇల్లంత కుంట మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇల్లంతకుంట రైతులకు వేణు రావు చేసిన పలు అభివృద్ధి పనులను ఈ సందర్భంగా వారు కొనియాడారు.

## ఉద్యాన పంటల సాగు పై రైతులకు అవగాహన



**చొప్పదండి, మే 5 ( ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రణాళిక లో భాగంగా "ఉద్యాన పంటల సాగు ఆయిల్ పామ్ విస్తీర్ణ పెంపుదల ప్రత్యామ్నాయ పంటల సాగు" పై చొప్పదండి డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు,చొప్పదండి మండల రైతులకు మంగళవారం చొప్పదండిలో అవగాహన సదస్సు నిర్వహించా రు.ఈ మూడు మండలాల ఉద్యాన అభ్యుదయ రైతులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మహేష్, ఆత్మ చైర్మెన్ రాజేందర్ రెడ్డి, ఏ డి ఏ ప్రియదర్శిని, ఆర్ వి కె సైంటిస్ట్ హరికృష్ణ, మండల వ్యవసాయ అధికారి మమతారెడ్డి, డివిజన్ ఉద్యాన అధికారి రోహిత్ ,మున్సిపల్ కౌన్సిలర్ లు, మూడు మండలాల గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో కూడా రైతన్న కోసం

*రాత్రి వేళల్లో కూడా రైతన్న కోసం*
* అన్నదాతను అదుకోవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
* ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కొడిమ్యాల,మే 05,(ప్రజాజ్యోతి):** రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అన్నదాతను ఆదుకోవడా నికి రాత్రి వేళల్లోనూ తాను అందుబా టులో ఉంటానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. మండల కేంద్రం లోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని ఆయన సందర్శించి ఏర్పాట్ల ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కొను గోళ్ల ప్రక్రియలో వేగం పెంచి రైతులు ఎక్కువసేపు ఎదురుచూడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర పార్టీల నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మవద్దని రైతులను కోరుతూ, ప్రజా ప్రభు త్వం రైతుల శ్రేయస్సు కోసం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోంద న్నారు. ప్రతి ధాన్యపు గింజను ప్రభు త్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు.రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురా వాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షు డు చిలివేరి నారాయణ,సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఉపా ధ్యక్షుడు రాజేష్,ప్యాక్స్ మాజీ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, అధికారు లు, రైతులు పాల్గొన్నారు.

## నంది మేడారం సింగిల్ విండో పర్సన్ ఇన్‌చార్జిగా బలరాం రెడ్డి బాధ్యతల స్వీకరణ



**ధర్మారం,మే 5(ప్రజాజ్యోతి న్యూస్):** ధర్మారం మండలం నంది మేడారం సింగిల్ విండో కార్యాలయంలో మంగళవారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి పర్సన్ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించా రు.అనంతరం హైకోర్టు ఆదేశాలు మరియు రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్యాక్స్ చై ర్మన్లు పర్సన్ ఇన్‌చార్జీలుగా బాధ్యతలు స్వీ కరించాలని ఆదేశాలు జారీ చేయడంతో,ఆ మేరకు బలరాంరెడ్డి బాధ్యతలు చేపట్టారు .ఈ సందర్భంగా సీఈఓ మల్లేశం బలరాం రెడ్డిని శాలువాతో సత్కరించగా,అనంతరం సింగిల్ విండో డైరెక్టర్లు,స్థానిక నాయకులు కూడా ఘనంగా సన్మానించారు.కార్యక్ర మంలో పలువురు రైతులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం బలరాం రెడ్డి మాట్లాడుతూ,హై కోర్టు ఆదేశాల మేరకు తాను బాధ్యతలు చే పట్టినట్లు తెలిపారు. పాలకవర్గం గడువు కొ నసాగుతున్నంతవరకు రైతులకు అండగా నిలుస్తామని,ముఖ్యంగా కొనుగోలు కేం ద్రాలలో వరి ధాన్యం కొనుగోళ్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరిం చేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని పే ర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సామంతుల రాయమల్లు, డైరెక్టర్లు మోరకొ మురయ్య, దీటి శ్రీనివాస్,సాయిరి కుమార్, పాలమాకుల తిరుపతి,ఈదుల శివకుమార్ రెడ్డి,ఇస్లావత్ రూపానాయక్ పాల్గొన్నారు.



## వడ్లు కొనుగోలు చేయాలని వినతిపత్రం

**చొప్పదండి, మే 5 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండల పరిధిలోని గు మ్లాపూర్ గ్రామ రైతులు తమ గ్రామం లోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని తాసిల్దార్ నవీన్ కుమార్ కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలైన ఐకెపి సహకార సంఘం, నాబార్డ్ నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 25 రోజులు గడుస్తున్న ఇంత వరకు కొనుగోలు చే సినటువంటి దాఖలు లేవని పేర్కొన్నా రు. ఒక్క లారీ వడ్లు కూడా కొనుగోలు చేయలేదని, నిర్వాహకులను అడిగితే రైస్ మిల్లులను దూరంగా అలాట్మెంట్ చేయడంతో రవాణా ఇబ్బంది ఏర్పడిం దని చెబుతున్నారని అన్నారు. మండల కేంద్రం నుండి ఇతర మండలాలు ఉన్న రైస్ మిల్లులకు కేటాయించడం తో దూరమవుతుందని, అందుకోసమే కొనుగోలు చేయడం ఆలస్యం అవుతుం దని అంటున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభు త్వం ఏ గ్రేడ్ తో ధాన్యం కొనకుండా, బి గ్రేడ్ పేరుతో రైతులను మోసం చేస్తు న్నారని, తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, రైతులు విలా సాగర్ అంజయ్య, సత్యనారాయణ రెడ్డి, కాసవేని శంకర్, లక్ష్మారెడ్డి , సాగర్ రెడ్డి, మల్లయ్య, అశోక్ రావు, అంజయ్య ,వెంకటేష్ , రామయ్య తదితరులు పా ల్గొన్నారు.



## బస్సు ఢీ కొట్టిన మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం...

**ఐదు వేల రూపాయలు అందజేత...**

**కొనరావుపేట,మే.05(ప్రజా జ్యోతి)** బస్సు ఢీ కొట్టిన ఘటనలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఎన్నారై అంబోజ వెంకటేష్, అండగా నిలిచాడు. ఇటీవల వేములవాడ నందికమాన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమా దంలో కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన నాయిని నరహరి, రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో కుటుంబ పెద్దలు కోల్పోయిన ఆ కుటుంబానికి సుద్దాల గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్నారై అంబోజ వెంకటేష్, రూ.ఐదు వేలు నగదును మృతుని భార్య రేణుక,కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేణుకకు ఎల్లవే ళలా అండగా నిలుస్తామని, అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలన్నా రు. ఇక్కడ ఉప సర్పంచ్ వాసంపల్లి శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్, మాసం సుమన్, మాసం బాబు, మాసం సందీప్, కారోబార్ వెంకటేష్‌లు ఉన్నారు.

## బ్యాంకులు, ఏటీఎంలలో భద్రత కట్టుదిట్టం



**మంథని, మే 05 (ప్రజాజ్యోతి):** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడా నికి గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపారు. మంగ ళవారం ఏసీపీ రమేష్ పర్యవేక్షణలో మంథని సర్కిల్ పోలీస్ స్టేషన్స్, గోదావరిఖని 1టౌన్, 2 టౌన్, రామగుండం సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేట్ బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల్లో పోలీస్ అధికారులు తనిఖీలు చే పట్టారు. ఈ తనిఖీల్లో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, అఫ్జల్‌ఉద్దీన్, 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, రామగుండం సీఐ కృష్ణకుమార్‌లు, ఎస్ఐలు పాల్గొన్నారు.ఏదైనా నేరం జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను సులభంగా గు ర్తించవచ్చని, అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడా నికి వీటి ఉపయోగం ఎంతో ఉంటుందని పోలీస్ అధికారులు బ్యాంకు నిర్వాహకులకు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బ్యాంకుల భద్రత కోసం సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు, సరిపడా లైటింగ్, సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు వంటి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. బ్యాంకు ఆవరణ మొత్తం కవరయ్యే లా కెమెరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ భద్రతను కచ్చితంగా పాటించాలని తెలిపారు.అలాగే బ్యాంకులకు వచ్చే కస్టమర్లలో ఎవరైనా అనుమానాస్పదంగా ఎక్కువసేపు ఉన్నట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బ్యాంకు నుండి నగదు ఉపసం హరించుకుని వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్ట మర్లకు అవగాహన కల్పించాలని బ్యాంకు అధికారులకు సూచించారు.

# నోబెల్ స్కూల్ 1వ ర్యాంకర్లకు ఎమ్మెల్యే సన్మానం



**పెద్దపల్లి ప్రతినిధి, మే 5 ప్రజా జ్యోతి;** 2026 సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించిన నోబెల్ హై స్కూల్ విద్యార్థులను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా కె. తేజస్విని (589), డి. వైష్ణవి (583)లకు శాలువాలు, పూల గుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. విద్యార్థులు సాధించిన ఈ విజయం వారి కృషి, పట్టుదల, సమయపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల కరస్పాండెంట్ డా. ఈ. మోహన్ రాజా, ప్రిన్సిపల్ శ్రీమతి ప్రణీత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అందించిన నాణ్యమైన బోధన, క్రమశిక్షణ, నిరంతర పర్యవేక్షణ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఎమ్మెల్యే కొనియాడారు. పాఠశాల నిర్వహణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డా. మోహన్ రాజా మాట్లాడుతూ, "విద్యార్థుల విజయమే మా లక్ష్యం. భవిష్యత్తులో కూడా ఉత్తమ ఫలితాల కోసం కృషి కొనసాగిస్తాం" అని తెలిపారు. ప్రిన్సిపల్ ప్రణీత విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ తల్లిదండ్రుల సహకారం కూడా కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు తమకు లభించిన గౌరవానికి ఎమ్మెల్యేకు, పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ధర్మారంలో ఎల్లమ్మ బోనాలు



**కొనరావుపేట, మే.05(-ప్రజా జ్యోతి)** కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు చప్పుల్ల మధ్య మహిళాలు నెత్తిన బోనం ఎత్తుకొని పురవీధుల నుండి తిరుగుతూ ఎల్లమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యాలు సమర్పించి మొక్కులు మొక్కారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కుల బంధువులు పాల్గొన్నారు.

## తిలక్ నగర్ ఫీడర్‌లో మరమ్మతులు

**పెద్దపల్లి, ప్రతినిధి మే 5 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి టౌన్ (గుండమ్మకట్ట) 33/11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ తిలక్ నగర్ ఫీడర్‌లో నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు మే 6 (బుధవారం) ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. ఈ విద్యుత్ అంతరాయం కారణంగా తిలక్ నగర్, గుండమ్మకట్ట, లాల్చింత, కంచర భావి, నిట్టూరు రోడ్, శంకర్ గంజి, జండా చౌరస్తా, కోటి కాంప్లెక్స్, సాగర్ రోడ్, గ్రామపంచాయతీ ప్రాంతం, పైడ బజార్ తదితర ప్రాంతాలు ప్రభావితమవుతాయని అధికారులు తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అదనపు సహాయ ఇంజనీర్ (ఆపరేషన్) సీహెచ్ శ్రీనివాస్ కోరారు.



## భారతీయ జనతా పార్టీ సమావేశం

**వేములవాడ,మే,5:ప్రజాజ్యోతి.** ప్రియతమ నేత భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 10వ తారీఖున హైదరాబాద్ వస్తున్నందున ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయడం కొరకు వేములవాడ రూరల్ నుండి నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా రావాల్సిందిగా మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేశ్ ఆధ్వర్యంలో పిలుపునిస్తూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు అల్లాడి రమేష్ హాజరైన దేశ ప్రజల అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడే నాయకుడు నరేంద్ర మోడీ అన్నారు. అదేవిధంగా 10వ తారీఖున ఈ యొక్క సమావేశానికి వేములవాడ రూరల్ లోని నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాల్సిందిగా వారు కోరారు. కార్యక్రమం లోమండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ప్రధాన కార్యదర్శులు వనపర్తి పరశురాము తోట శేఖర్ మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య కార్యదర్శులు మంద రాజేందర్ గుమ్మడి శ్రీనివాస్ సందేసారి మల్లికార్జున్ మధు ఉప సర్పంచులు గుంటి వంశీకృష్ణ దానే తిరుపతి బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు నందగిరి రాహుల్ గౌడ్ బండ గోపాల్ సింగరావేణి హరీష్ కల్లెడ్ల నరేష్ సాగర్ల నరేష్ సార నర్సయ్య ఆవునూరి తిరుపతి సామోజి గౌతమ్ రమేష్ నాయకులు పాల్గొన్నారు





## బీజేపీ విజయోత్సవ సంబరాలు

**ఇల్లందకుంట, మే 5(ప్రజాజ్యోతి):** నిన్న వెలువడిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా ఇల్లందకుంట మండలంలో బీజేపీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అబ్బిడి తిరుపతి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పుల రమేష్, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు కంకణాల రవీందర్ రెడ్డి, ఇంగ్లే ప్రభాకర్, కంకణాల సురేందర్ రెడ్డి, ఎండీ షఫీ, మహిళా మోర్చ అధ్యక్షురాలు గుడికందుల పావని, తాళ్ల పాపిరెడ్డి, చింతల ఐలయ్య, కొక్కుల దేవేందర్, మురహరి గోపాల్, నల్ల దేవేందర్ రెడ్డి, చదువు సాయి రెడ్డి, కండె స్వామి దాస్, ఛీపతి శ్రీకాంత్, దేవునిరి లచ్చన్న, మాధవరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

**వేములవాడ రూరల్ భారతీయ జనతా పార్టీల ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు.***

నిన్నటి రోజున పశ్చిమబెంగాల్ అస్సాం పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో ఘన విజయం సాధించి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన శుభ సందర్భంగా వేములవాడ రూరల్ పార్టీ ఆధ్వర్యంలో కోరుట్ల బస్టాండ్ లో పటాకాయలు కాల్చి మిఠాయి పంపిణీ చేసి పెద్ద ఎత్తున సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు అల్లాడి రమేష్ మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ప్రధాన కార్యదర్శులు వనపర్తి పరశురాము తోట శేఖర్ మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య కార్యదర్శులు మంద రాజేందర్ గుమ్మడి శ్రీనివాస్ సర్పంచులు సందేసారి మల్లికార్జున్ జంకె మధు ఉప సర్పంచూలు గుంటి వంశీకృష్ణ దానే తిరుపతి బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు నందగిరి రాహుల్ గౌడ్ బండ గోపాల్ సింగరావేణి హరీష్ కల్లెడ్ల నరేష్ సాగర్ల నరేష్ సార నర్సయ్య ఆవునూరి తిరుపతి సామోజి గౌతమ్ రమేష్ నాయకులు పాల్గొన్నారు

**ముస్తాబాద్ లో..**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మే 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ సందర్భంగా ఈ రోజు ముస్తాబాద్ మండల కేంద్రంలో అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ అధ్యక్షతన మండల స్థాయి విస్తృత సన్నాహక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సహ సమన్వయకర్త ఆడేపు రవీందర్ , జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు , మల్లారపు సంతోష్ రెడ్డి , జిల్లా మండలి సభ్యుడు మెరుగు అంజా గౌడ్ , కరెడ్ల మల్లారెడ్డి హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా గ్రామ సర్పంచులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి , మెంగని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఉప సర్పంచులు కోలా కృష్ణ, దగ్గు నవీన్, కొదాడి రాజు, మార్కంటి వినోద్ , మండల ప్రధాన కార్యదర్శులు గోపి, మహేశ్వరి , మండల ఉపాధ్యక్షులు తిరుపతి, మహేష్, ప్రశాంత్, మల్లేశం, మీసా స్వామి, మహేందర్, రమేశ్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, సత్యం రెడ్డి, బట్టు దీప , శక్తి కేంద్ర బాధ్యులు, బూత్ అధ్యక్షులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మూడవసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తెలంగాణ అభివృద్ధికి ₹7,800 కోట్లకు పైగా విలువైన పలు కీలక ప్రాజెక్టులను ప్రారంభించారని తెలిపారు.



## పల్లెల్లో చైతన్యం..మద్యపాన నిషేధం

**కోనరావుపేట, మే.05(ప్రజా జ్యోతి)** పల్లెల్లో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని తీసుకొచ్చేందుకు అడుగులు పడుతున్నాయి. ప్రజల్లో చైతన్యం పెరిగి పల్లెల్లో మద్యం విక్రయాలు చేపట్టకుండా చర్యలు తీసుకునేందుకు అడుగులు వేస్తున్నారు. ఇప్పటివరకు మండలంలోని నాలుగు గ్రామాల్లో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తుండగా మండలంలోని కొలనూరు గ్రామంలో ఈ ఈనెల 10 నుండి సంపూర్ణ మద్యపానం నిషేధం అమలులో ఉంటుందని కొలనూర్ సర్పంచ్ జలగం అరవిందరావు, తెలిపారు. ఆయన అధ్యక్షతన పాలకవర్గం ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామంలో మద్యపానం పూర్తిగా నిషేధించాలని. ఈనెల 10 వ తేదీ నుండి గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మితే 20 వేల జరిమానా విధిస్తామని మద్యం అమ్మగా పట్టించిన వారికి 5 వేల నజరానా ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. మండలంలో పల్లెలు మద్యపాన నిషేధం వైపు అడుగులు వేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వెదురుగట్టలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"



**చొప్పదండి మే 5 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం వెదురుగట్ట రైతు వేదికలో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు సమావేశం నిర్వహించారు. సమగ్ర ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి లో పప్పు దినుసులు,యాసంగి దుక్కుల అంశంపై వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త విజయభాస్కర్, సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారి మమత, మండల వ్యవసాయ విస్తరణ అధికారి సంపత్, వెదురుగట్ట సర్పంచ్ పెంచాల శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

### కళాశాలను సందర్శించిన ఇంటర్మీడియట్ విద్యాధికారి



**చొప్పదండి, మే 5 (ప్రజాజ్యోతి):** జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వీ.అంజనేయరావు, సూపరింటెండెంట్ బల్వీర్ సింగ్ చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ లో ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడీయల్ క్లాసెస్ గురించి తెలుసుకొని వారికి తగిన సూచనలు చేశారు. విద్యార్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సప్లమెంటరీ పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు మంచిగా చదివి అందరూ ఉత్తీర్ణులు కావాలని కోరారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ లు తీసుకోవాలని అన్నారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శరత్ చంద్రప్రకాష్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ



**పెద్దపల్లి ప్రతినిధి, మే -05 ప్రజా జ్యోతి-;** పెద్దపల్లి ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ కె. శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 2 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (పీడియాట్రీషియన్ ,3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఎం.బి.బి.ఎస్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని,సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు వేతనం,సివిల్ అసిస్టెంట్ సర్జన్ కి వేతనం రూపాయలు 52,351 ఉంటుందని ,ఇతర వివరాలకు 9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన బజరంగ్ దళ్ కార్యవర్గానికి సన్మానం.



**కోనరావుపేట,మే.05(ప్రజా జ్యోతి)** కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో మంగళవారం రోజున బజరంగ్ దళ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా బొడ్డు ఉజ్వసంత్, ఉపాధ్యక్షులుగా బాస పవన్ కళ్యాణ్, క్యాషియర్ కీసరి రాజు,ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులను సర్పంచ్ అప్పల నాగభూషణం, సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు గ్రామంలో సేవ కార్యక్రమాలు చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాయతోజి కీర్తన బ్రహ్మచారి, సీనియర్ జర్నలిస్ట్ దోంపెటి నాగరాజు, కీసరి సురేష్, హరీష్ (ఎన్నారై), మెండ ఎల్లం పాల్గొన్నారు.

## బహిరంగ సభకు భారీగా తరలి రావాలి



**తంగళ్ళపల్లి మే 5 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మార్కండేయ దేవస్థానంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారం సంతోష్ రెడ్డి మాట్లాడుతూ పరేడ్ గ్రౌండ్ లో ఈ నెల 10వ తేదిన నిర్వహించనున్న ప్రధాని మోడీ బహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ నెల 12న కరీంనగర్ లో కేంద్రమంత్రి బండి సంజయ్ చేపట్టనున్న హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలన్నారు. వెన్నమనేని శ్రీధర్ రావు,కోస్నీ వినయ్,రాజు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాయిబ్రహ్మణ సేవ సంగం ఎన్నికలు

**ఇల్లంతకుంటమే5(ప్రజాజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంత కుంట మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నికలు మంగళవారం నాడు నిర్వహించారు అధ్యక్షుడిగా పందిల్ల అశోక్ నాయి ప్రధాన కార్యదర్శిగా పసుపునుటి రవినాయి లు ఎన్నికైనారు ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో గెలిపించిన ఇల్లంతకుంట మండల నాయి బ్రాహ్మణ సంఘ ప్రతి ఒక్క సభ్యునికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపారు

## ప్రపంచ చరిత్రను మలుపు తిప్పిన కారల్ మార్క్స



**కరీంనగర్ కలెక్టరేట్, మే 5( ప్రజాజ్యోతి )**ప్రపంచ మానవాళి చరిత్రను మలుపు తిప్పిన మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స అని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి కొనియాడారు. మంగళవారం రోజున సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యాలయం ముకుందలాల్ మిశ్రాభవన్లో కారల్ మార్క్స209వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. . ప్రతి పోరాటంలో మార్క్స మార్గదర్శకంగా కనిపిస్తాడని, ప్రపంచ ప్రఖ్యాత సిద్ధాంతవేత్త చారిత్రక భౌతిక వాదం, వర్గ పోరాటం, సోషలిస్టు విప్లవాల గురించి వివరణ ఇస్తూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి.పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప. కార్మిక వర్గానికి వెలుగు బాటలు వేసిందన్నారు. 25 ఏళ్ల సమయాన్ని వెచ్చించి పెట్టుబదిదారి విధానాన్ని కూల్చివేసే పెట్టుబడి గ్రంథాన్ని పూర్తి చేశారని, ఇది కార్మిక వర్గానికి కార్మిక వర్గం చేతికి నూతన ఆయుధాన్ని ఇచ్చిందన్నారు.మార్క్సిజాన్ని అనుసరిస్తున్నార న్నా రు. ఒక వ్యక్తి ఆలోచనలు శతాబ్దాల పాటు ప్రపంచాన్ని ప్రభావితం చేయడం సాధారణ విషయం కాదన్నారు. . దేశంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను హరించి వేస్తూ పెట్టుబడిదారుల కోమ్ముకాస్తుందన్నారు అన్నారు. విద్యుత్ సంస్కరణల చట్టం, విత్తన చట్టం తెచ్చి రైతులను భూమి నుండి వేరు చేసే కుట్రలు చేస్తుందన్నారు.ఉపాధి హామీ కూలీల పొట్టగొట్టే వి బి జి రామ్ జి చట్టాన్ని తెచ్చింది అన్నారు.

# విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో వేములవాడలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక



**వేములవాడ,మే,5:ప్రజాజ్యోతి.** వేములవాడ మున్సిపాలిటీలో కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా, ఏకగ్రీవంగా ముగిసింది. నాలుగు కోఆప్షన్ సభ్యుల స్థానాల భర్తీ కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో కట్కూరి శ్రీనివాస్, ఫీర్ మహమ్మద్, దుర్గం విజయ పర్శరాము, తుమ్మ జ్యోతి ఇన్నారెడ్డిలను సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలు ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి కావడంతో, నూతనంగా ఎన్నికైన నలుగురు సభ్యులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పట్టణ ప్రగతిలో కోఆప్షన్ సభ్యుల బాధ్యత ఎంతో కీలకమని, స్థానిక అభివృద్ధిలో వారు చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఎన్నికల అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆధ్వర్యంలో కౌన్సిలర్లు నూతన సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ, వేములవాడ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి ఈ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ఒక ముఖ్యమైన ఘట్టమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పర్యవేక్షణలో, వారి మార్గదర్శకత్వంలో ఈ ఎన్నిక ఏకగ్రీవం కావడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. మున్సిపల్ పాలకవర్గం తీసుకునే ప్రతి నిర్ణయం పట్టణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వారి సలహాలను తప్పకుండా పరిగణనలోకి తీసుకుని, వేములవాడను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు పాలకవర్గం కలిసికట్టుగా కృషి చేస్తుందని పుల్కం రాజు స్పష్టం చేశారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడే ప్రతి కార్యకర్తకు సరైన గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో అన్ని వర్గాల వారికి, పార్టీ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని, అందరినీ కలుపుకుని పోతామని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం, వేములవాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు, నాయకులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ వార్డుల ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా ఏ టీ యాదవ్ జన్మదిన వేడుకలు




**గంభీరావుపేట మే 5 (ప్రజా జ్యోతి);**గంభీరావుపేట మండల అధ్యక్షులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున స్థానికంగా ఉన్న మా అనాధ వృద్ధాశ్రమంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు ఈ సందర్భంగా ఏటి యాదవ్ చేత కేక్ కట్ చేయించారు అనంతరం వృద్ధాశ్రమంలో గల వృద్ధులకు పండ్లు మజ్జిగ ప్యాకెట్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు తన జన్మదిన వేడుకలు జరిపిన గంభీరావుపేట యాదవ సంఘం మండల కమిటీ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ తో పాటు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒగ్గు బాలరాజు యాదవ్ ఆసరి బాలరాజు యాదవ్, గంభీరావుపేట యాదవ సంఘం మండల ఉపాధ్యక్షులు ఎక్కల్ దేవి చంద్రం యాదవ్ మల్లారెడ్డిపేట సర్పంచ్ చేకుటి మహేష్ యాదవ్, గొడుగు దేవయ్య యాదవ్,ఎలుక మల్లేష్ యాదవ్, పరామల మల్లేష్ యాదవ్, దేవేందర్ యాదవ్ గుడి కాడి శ్రీకాంత్ యాదవ్ శేఖర్ యాదవ్ బాబు యాదవ్ వెంకట యాదవ్ దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం జనగణనలో (బి. సి)కుల గణన కాలం పెట్టాలి

**వేములవాడ,మే,5:ప్రజాజ్యోతి.**కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టుచున్న జనగణనలో బీసీ కుటుంబాలను లెక్కించే కాలం లేదని,జనగణనలో బీసీల భవిష్యత్తుదాగుందని,జనగణనలో కులగణన చేపట్టి బీసీ కుటుంబాలను లెక్కిస్తేనే బీసీ జనాభ తెలుస్తుందని,జనాభాన వారికి అన్ని రంగాల్లో వాటా, కోటా లభించునని,జనగణన ప్రశ్నా పత్రంలో 34 వ కాలాన్ని చేర్చి మొత్తం 146 బీసీ కులాల కుటుంబాలను లెక్కించాలనిచట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని,హర్షిస్తున్నామని,కానీ చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కాల్పించుటకు పార్లమెంటు ఆమోదంకై ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ల బిల్లులో దేశ జనాభాలో సగ భాగం ఉన్న మహిళలకు సబ్ కోటా క్రింద 16న్నర శాతం రిజర్వేషన్లు కల్పించాలని నరేందర్ కోరారు.మహాత్మా జ్యోతిబా పులే,భారత రత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గార్ల ఆశయాలకు,ఆలోచనలకు,సిద్ధాంతాలకు,ఆదర్శాలకు అనుకూలంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని,అలా తీసుకున్న నాడే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం ,సమ న్యాయం జరుగుతుందని అది నిజమైన సంపూర్ణమైన "ప్రజాస్వామ్య విజయం "అవుతుందని నరేందర్ అన్నారు.సమావేశంలో ఇల్లందుల వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి, జిల్లా నేతలు ఉయ్యాల భూమయ్య గౌడ్, సీహెచ్.రామస్వామి గౌడ్, చేనుహెలపాతి,తూము రాజు, కోరేపు నరేష్,సాగరం రాజు,ఃఅంజయ్య పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధి పనుల కై వినతి



**గంభీరావుపేట మే 5 (ప్రజా జ్యోతి);-** గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున మంత్రుల పర్యటన సందర్భంగా మేధా గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నరస గౌడ్ మంత్రులకు గ్రామ అభివృద్ధి పై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,నాలుగు సంవత్సరముల నుండి నత్తనడకన సాగుతున్న గంభీరావుపేట వాగు బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయగలరని,కేజీ టు పీజీ వరకు చదివే బాలికల మరియు బాలుర కోసం మోడల్ హాస్టల్ బిల్డింగ్స్ మంజూరు చేయగలరని,మార్కెట్ సెంటర్, ఎస్సీ ,బీసీ, మైనారిటీ కాలనీలలో డ్రైనేజీ నిర్మాణం.పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు మరియు యువకులకు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించగలరు అని,మురికిగా మారుతున్న వెంకటాద్రి చెరువును మరియు విశాలంగా ఉన్న నమాజ్ చెరువును అభివృద్ధి పరిచి 'ట్యాంక్ బండ్'గా మార్చాలని, వివిధ లింక్ రోడ్ల మంజూరు, కొత్త బస్ సర్వీసుల విస్తరణ మరియు బస్ షెల్టర్ల నిర్మాణం చేపట్టాలి. అని వినతి పత్రం సమర్పించగా మంత్రి బట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు.



## మంథని మండల శాఖ టీఎన్ జీఓ నూతన కార్యవర్గం ఎన్నిక

**మంథని, మే 05 (ప్రజాజ్యోతి):** మంథని మండల శాఖ టీఎన్ జీఓ నూతన అధ్యక్షుడిగా నూకల శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనాడు. పెద్దపల్లి జిల్లా పరిధిలో పలు శాఖల కాలపరిమితి ముగియడంతో కొత్త ఎన్నికల ప్రక్రియను ప్రారంభించిన నేపథ్యంలో మంథని శాఖ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు.ఎన్నికల అధికారిగా అయిరెడ్డి సందీప్ రెడ్డి వ్యవహరించగా, నామినేషన్ ప్రక్రియ నుండి అభ్యర్థుల ఎంపిక వరకు ఉత్సాహభరితంగా సాగిన ఈ ఎన్నికల్లో మొత్తం 19 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2026-2029 వరకు టీఎన్జీఓ సంఘం మంథని శాఖకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా పెద్దపల్లి జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, జిల్లా టీఎన్జీఓ అధ్యక్షుడు బొంకూరి శంకర్ ప్రొసీడింగ్స్ అందజేసి సన్మానించారు.(జీపీఓ), కార్యదర్శిగా నడిపల్లి పవన్ కుమార్ (పంచాయతీ సెక్రటరీ), కోశాధికారిగా ఎడవల్లి అనిల్ రెడ్డి (ఆర్ఐ) ఎన్నికయ్యారు. సభ్యులుగా అరవింద్ (ఏఈఓ), జీవన్ (వార్డెన్), రాజశేఖర్ చారి (సర్వేయర్), అరుణ (ఎస్ఏ), రాములు, పోషం, బాబా, మహిత, రాజేష్, రాజు, మదన్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్, రాకేష్, శ్రీ సాయి వంశీ కృష్ణ, రాజయ్య, శ్యామ్ కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. శంకర్ మాట్లాడుతూ మంథని శాఖ ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం సంతోషకరమన్నారు.

# మోదీ సభను డైవర్ట్ చేసేందుకే సీబీఐ డ్రామాలు

**కరీంనగర్ బ్యూరో,, మే 5( ప్రజాజ్యోతి )**ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయంతో పాటు ఈనెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న ప్రధాని నరేంద్ర మోది సభపై జరుగుతున్న చర్చను దారి మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీబీఐ విచారణ పేరుతో డ్రామాలు చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.కరీంనగర్‌లోని ఖాజీపూర్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బండి సంజయ్ అక్కడ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వడ్ల కొనుగోళ్లు ఆలస్యమవడంతో పాటు తాలు, తరుగు, తేమ పేరుతో అధిక కటింగ్‌లు చేస్తున్నారని రైతులు మంత్రి వద్ద వాపోయారు. టోకెన్లు ఇవ్వ



డానికే దళారులు కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు మండుటెండలో వడ్ల కొనుగోలు కోసం రోజుల తరబడి ఎదురుచూస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వడదెబ్బలకు రైతులు ప్రాణాలు కోల్పోతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. “ప్రతి గింజకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే వడ్లు కొనడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది ఏమిటి?” అని ప్రశ్నించారు.రాష్ట్రంలో సుమారు 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు రావాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 15 లక్షల మెట్రిక్ టన్నులే కొనుగోలు చేశారని ఆరోపించారు. తాలు, తరుగు పేరుతో ఒక్కో బస్తాకు నాలుగు నుంచి ఐదు కిలోల వరకు కటింగ్ చేస్తున్నారని, దీనివల్ల రైతులు భారీగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు.రూ.205 కోట్ల నిధులు వినియోగించక లాప్స్ అయ్యాయని మండిపడ్డారు.అలాగే విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై వచ్చిన నివేదికపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడాన్ని ప్రశ్నించిన బండి సంజయ్, మాజీ ముఖ్యమంత్రి కెసి ఆర్ ను అరెస్ట్ చేసే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. కేసీఆర్‌తో బేరసారాలు జరిపిన తర్వాతే ఇప్పుడు కేంద్రానికి లేఖలు రాస్తున్నారని ఆరోపించారు. “మా భుజంపై తుపాకీ పెట్టి కాల్చాలనుకుంటున్నారు” అంటూ వ్యాఖ్యానించారువడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయాలని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు.

## మోదీ సభ కోసం వాల్ రైటింగ్ చేసిన బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో, మే 5 (ప్రజాజ్యోతి )**
ప్రధానమంత్రి నరేంద్ర మోది ఈనెల 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వినూత్న రీతిలో ప్రచారం చేపట్టారు. కరీంనగర్ చైతన్యపురిలోని తన నివాసం వద్ద గోడపై స్వయంగా వాల్ రైటింగ్ చేస్తూ సభకు హాజరుకావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఆపరేషన్ సింధూర్ తర్వాత ప్రధాని మోదీ తొలిసారి హైదరాబాద్‌కు వస్తున్నారని, ఈ సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని కోరిన బండి సంజయ్, ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుంచి భారీగా జన సమీకరణ చేపట్టాలని జిల్లా నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కరీంనగర్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు , పార్టీ నేతలు బాస సత్యనారాయణ, డీ. శంకర్, గుగ్గిళ్ల రమేశ్, జే. సంగప్ప, బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.సభ విజయవంతం, జన సమీకరణ, ప్రచార కార్యక్రమాలపై నేతలతో బండి సంజయ్, పాయల శంకర్ చర్చించారు. గ్రామాలు, వార్డులు, మండలాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని, సోషల్ మీడియా ద్వారా కూడా సభకు ఆహ్వానం తెలియజేయాలని కోరారు.



## పెద్దపల్లిలో అభివృద్ధి పనులకు వేగం

**పెద్దపల్లి, ప్రతినిధి మే 5 ప్రజా జ్యోతి:**పెద్దపల్లి మండలంలోని పెద్దకాల్వల మీదుగా నూతన బైపాస్ రోడ్ నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. అలాగే పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని పాత గ్రంథాలయ భవనాన్ని తొలగించి, ఆ స్థానంలో ఆధునిక సదుపాయాలతో నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు అధికారులతో కలిసి పరిశీలన చేపట్టారు.అనంతరం పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లి ప్రాంతంలో ప్రతిపాదిత రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణ రావు గారు పాల్గొని, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ, ఏసీపీ, సీఐ, ఎస్ఐ స్థాయి పోలీస్ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సుడా చైర్మన్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ టౌన్, మే 5 (ప్రజా-జ్యోతి )** సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కరీంనగర్ నియోజకవర్గం తో పాటు వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున కేక్ కటింగులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.నగరంలోని ఇందిరా చౌక్ లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.పలు ప్రాంతాల్లోని వాకర్స్ అసోసియేషన్లు పలు డివిజన్లలోని నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.భగత్ నగర్ లోని అయ్యప్ప గుడి లో హనుమాన్ దీక్ష స్వాములకు భిక్ష కార్యక్రమం చేపట్టారు,సివిల్ ఆసుపత్రిలో, వృద్ధాశ్రమంలో,మాతా శిశు ఆసుపత్రిలో అల్పాహారం మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమాలు పర్వతం మల్లేశం, బోట్ల శ్యామల కిరణ్,తాజుద్దీన్,మడుపు మోహన్,కల్లేపల్లి బాలరాజు, ఖాదర్ షా,కొరివి అరుణ్ కుమార్, పెద్దిగారి తిరుపతి,కాంపెల్లి కీర్తి కుమార్,జక్కుల మల్లేశం, చాంద్, ఎట్టేపు వేణు, గుడిపాటి రమణ రెడ్డి, అస్తపురం రమేష్,పిట్టల రవి,షైనషా ,రంగా నాయక్,మీరజ్, ఆశ్రఫ్,చెర్ల పద్మ,యనమల మంజుల ,షబానా, ముల్కలా కవిత,అస్తపురం తిరుమల,మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి లతో సమావేం

**గంగాధర మే 05: (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ అంబటి రజితవరి దాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తహశీల్దార్ అంబటి రజిత..వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు పలు సూచనలు చేశారు. రైతులు పండించి వరి ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి కొనుగోళ్లు జరపాలన్నారు. అలాగే రైతులకు కనీస అవసరాలైన తాగు నీరు, నీడ,టార్పాలిన్, ప్రభుత్వ మద్దత్తు ధర తెలిపే బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, కొనుగోళ్లు ఎప్పటికప్పుడు జరపాలని రైతు వరుస క్రమంలో తూకం జరపాలని, సెంటర్ నిర్వాహకులు రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. నయబ్ తహశీల్దార్ కళవతి, గిర్ధవర్లు రజినీకాంత్ రెడ్డి, సంతోష్ కుమార్, ఎపిఏం కుమార్, తదితరులు అధికారులు పాల్గొన్నారు.



**ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్ అంబటి రజిత***

గంగాధర మండలం మధురానగర్ మరియు కురిక్యాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను రజిత పరిశీలించరు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రస్తుతానికి వచ్చిన ధాన్యం ఎంత, తరలించిన ధాన్యం ఎంత, నిల్వ ఉన్న ధాన్యం ఎంత అనే వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మధుర నగర్ సర్పంచ్ వేముల భాస్కర్, గిర్దవర్ సంతోష్ కుమార్, మరియు ప్యాక్స్ డైరెక్టర్లు ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వహకులు రైతులు పాల్గొన్నారు.

## అస్తమాను నిర్లక్ష్యం చేయొద్దు...

**కరీంనగర్ టౌన్, మే 5( ప్రజాజ్యోతి )**అస్తమాను నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురికావద్దని మెడికవర్ పల్మనాలజిస్టు డాక్టర్ రవీంద్రచారి అన్నారు. వరల్డ్ అస్తమా డే సందర్భంగా మంగళవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రచారి మాట్లాడుతూదగ్గు, ఆయాసం, అలర్జీ మాత్రమే ఆస్తమా లక్షణాలన్నారు. అస్తమా అంటువ్యాధి కాదని, దుమ్ము, చల్లగాలి ద్వారా మాత్రమే ఊపిరితిత్తులు రియాక్షన్ అవుతాయని వెల్లడించారు. అస్తమా వచ్చిన వారు జీవితాంతం మందులు వాడాల్సిన పనిలేదని, అస్తమాను త్వరగా గుర్తిస్తే నయం చేయడం సులువు అవుతుందని తెలిపారు. అస్తమాకు ఇన్‌హేలర్తో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్‌లు లేకుండా మంచి ఫలితాలు ఉంటాయని, ఇన్‌హేలర్‌పై ఉండే అపోహలు నమ్మవద్దని చెప్పారు. అస్తమాను తగ్గించుకునేందుకు ట్యాబ్లెట్ల కంటే ఇన్‌హేలర్‌ను వాడడం మంచిదన్నారు. అస్తమా మందులు జీవితాంతం వాడాల్సిన పనిలేదని, ఆ




వ్యాధిపై భయం వీడాల్సిన అవసరం ఉందన్నారు. దుమ్ము, చల్లగాలికి దూరంగా ఉండడం... పడని వస్తువులు తినకుండా ఉండడంతో ఆస్తమాను దరిచేరకుండా చేయవచ్చని పేర్కొన్నారు. వ్యాక్సినేషన్తో ఆస్తమాను పూర్తిగా దూరం చేయవచ్చని అన్నారు. అస్తమా దరిచేరకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమస్య వచ్చాక ఇబ్బంది పడేకంటే రాకుండా కాపాడుకోవడం ఉత్తమమని వెల్లడించారు. మెడికవర్ సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, జనరల్ ఫిజీషియన్‌లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ లోకేష్, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**కొనరావుపేట, మే.05(ప్రజాజ్యోతి)**ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం కోనరావుపేట ప్రాథమిక వైద్యశాల వద్ద ఆశా వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ సురేష్ ,కు వినతి పత్రం అందజేశారు.సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె చేపడతామని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు శ్రమకు తగ్గ వేతనం అందడం లేదని పెండింగ్ లో ఉన్న వేతనాలు అందించాలని ప్రతినెల 1వ తేదీలకు పారితోషకం అందజేయాలని నెలకు 18 వేల కనీస వేతనం అందజేయాలని కేంద్ర ప్రభుత్వం అందజేస్తానన్న 1500 పెన్షన్ వెంటనే అమలు చేయాలని గతంలో ఎన్నికల డ్యూటీ పల్స్ పోలియో డ్యూటీ ఇతర డ్యూటీలకు కనీసం వేతనం అందజేయాలని.ఏఎన్ఎం ఆశ వర్కర్లకు ప్రమోషన్ అందియాలని గతంలో ప్రభుత్వం ఆశ వర్కర్లకు 50 లక్షల ప్రమాద బీమా అందజేస్తానన్నారని ఇప్పటివరకు అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల నాయకురాలు వరలక్ష్మి, జమున ,అనురాధ, కరుణ, తదితరులు పాల్గొన్నారు

## రాజన్న కోడెలకు పశుగ్రాశం అందజేత.



**కోనరావుపేట, మే.05(ప్రజా జ్యోతి)** కోనరావుపేట సింగిల్ విండో డైరెక్టర్ కర్రెడ్ల రమేష్ రెడ్డి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెలకు పశుగ్రాసాన్ని మంగళవారం అందజేశారు. తన సొంత ఖర్చుతో పశుగ్రాసాన్ని ట్రాక్టర్ ద్వారా వేములవాడ కు తరలించి ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోవులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత గోసంరక్షణ రైతుకు మనగడ సమాజ సేవలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు.

## రామడుగు మార్గాన్ని ఎంచుకున్న

# బంగారం దొంగల ముఠా..

- సీసీ కెమెరాలు రికార్డు అయినా వీడియో...
- భయాందోళనలో మండల ప్రజలు.




**రామడుగు,మే 05( ప్రజా జ్యోతి)**

గత రెండు రోజుల క్రితం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పీఎంజే జువెల్లరీ దుకాణంలో భారీ చోరీకి పాల్పడిన ఐదుగురు దొంగలు ఉదయం 11.45 నిమిషాలకు నగల దుకాణంలో జ్యువెలరీ ఉద్యోగస్తులను గన్ లతో బెదిరించి నగలు దోచుకు వెళ్లారు.ఈ నేపథ్యంలో జిల్లా పోలీసు బృందాలు నిఘా కెమెరాలపై దృష్టి పెట్టి బంగారు నగల దోపిడీ ముఠా సభ్యులను గుర్తించేందుకు శోధిస్తున్నారు. ఇట్టి ముఠా రెండు ద్విచక్ర వాహనాలపై కరీంనగర్ జ్యోతి నగర్ నుండి మల్కాపూర్ వైపు వెళ్లి అక్కడి నుండి ఎస్ఆర్ఎస్పీ కెనాల్ బైపాస్ రోడ్డు నుండి రామడుగు మండలం వెలిచాల క్రాస్ రోడ్ నుండి కాకతీయ కెనాల్ వెంట కొత్తపల్లి, కొక్కెర కుంట,మోతే, రుద్రారం,రంగసాయిపల్లి, లక్ష్మీపూర్ గాయత్రి కెనాల్ వెంబడి నుండి గంగాధర మండలం బూరుగుపల్లి కోట్ల నరసింహులపల్లి జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నామాపూర్ కాళేశ్వరం పైప్ లైన్ మార్గం మట్టి రహదారి నుండి పెగడపల్లి వైపు వెళ్లినట్లు అక్కడి పోలీసులు సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు. అంటే నగల దోపిడి ముఠా పక్క ప్లాన్ తో గూగుల్ మ్యాప్ తో కాలువల రహదారి మట్టి రోడ్లపై కిలోమీటర్ల కొద్ది రెండు ద్విచక్ర వాహనాలపై ఐదుగురు ముఠా సభ్యులు వేగంగా ప్రయాణించినట్లు సిసి ఫుటేజ్ లో బయటపడ్డాయి. ప్రధాన రహదారుల వెంట వెళితే సీసీ కెమెరాల ద్వారా పోలీసులు గుర్తిస్తారనే ఉద్దేశంతో పక్కా గ్రామీణ ప్రాంతాల గ్రామాల నుండి కాకతీయ కాలువ వరద కాలువ మట్టి రహదారుల వెంట రెండు ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళినట్లు స్థానిక గ్రామస్తులు రైతులు తెలిపారు.. రామడుగు గంగాధర పెగడపల్లి పోలీసులు వీరు వెళ్లిన రహదారి వెంట అక్కడక్కడ స్థానికంగా రైతులు గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాల ఫుటేజ్ లో ఈ దొంగల ముఠా రెండు ద్విచక్ర వాహనాలపై ఐదుగురు సభ్యులు వేగంగా వెళ్లినట్లు గుర్తించారు.. ఈ బంగారు నగల దోపిడి ముఠా ఈ రహదారిపై వెళ్లడంతో ఆయా గ్రామాల ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందోనని టెన్షన్తో జంకుతున్నారు..

# ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ వేగవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ పరిశీలనలో భాగంగా కేంద్రానికి వచ్చిన పంట పరిమాణం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,* తేమ ఉన్న పంటను వెంటనే కొనుగోలు చేసి మిల్లర్లకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రంలో అవసరమైన తార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచాలని, గన్నీ బ్యాగుల సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.వేడిగాలుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కేంద్రంలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.రవాణా వాహనాలు, హమాలీల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.తహసిల్దార్ యాకన్న, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఏ డి ఏ అంజని, అధికారులు పాల్గొన్నారు.





## ఇంటర్ మండల్ టాపర్ పిల్లల మర్రి సాయి శివాని కి సన్మానం

### బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్

**కాలువ శ్రీరాంపూర్ మే 5 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన. పిల్లలమర్రి సాయి శివాని. మల్యాల మోడల్ స్కూల్ లో చదువుతూ .ఇంటర్ లో 571 మార్కు లు సాధించి. మండల టాపర్ గా. నిలిచింది. మండల టాపర్ గా నిలిచిన విద్యార్థిని. సాయి శివాని నీ.బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్. మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీధర్. బిజెపి నాయకులు. ఎనగందుల సంతోష్ .దేవేందర్ .పూర్ణ చంద్రయ్య .అగ్గిమల్ల మహేందర్ .తదితరులు శాలువా .పూలమాలలతో. మంగళవారం రోజున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు .కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు ని సద్వినియోగం చేసుకోవాలి

### మంథని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రవీందర్..

**ముత్తారం,ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)**మేడే ఉత్సవాలలో భాగంగా మంగళవారం ముత్తారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్మికుల సమావేశానికి మంథని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులందరూ తప్పకుండా లేబర్ కార్డు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ క్రమం తప్పకుండా చేసుకోవాలని సూచించారు. సమస్యలు ఉన్న కార్మికులు కార్యాలయానికి వచ్చి సంప్రదిస్తే సమస్య పరిష్కారానికి ఎల్లవేళలా సహకరిస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొలాని కుమారస్వామి,ఓడేడు గ్రామ అధ్యక్షులు మోత్కూరు నర్సయ్య,కలవేన గరుడాచలం,గాడిచర్ల రమేష్,ఆఫీసు అసిస్టెంట్ రాములు, సిద్ధ శ్రీనివాస్, కళ్యాణపు రాజు, జక్కుల రాజయ్య, రమేష్, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ..

**ముత్తారం మే ,05 (ప్రజా జ్యోతి)**మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామంలో అనారోగ్యంతో తూముల లింగమ్మ, ఉప్పు లచ్చయ్య, తోండ్ల సుమతి, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వాళ్ళ కుటుంబాలను మండల బి ఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మంగళవారం రోజు రామకృష్ణాపూర్ గ్రామంలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పోతి పెద్ది కిషన్ రెడ్డి నాంసాని సమ్మయ్య, బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## విశ్వేశ్వర స్వామి. శివాలయానికి. హపీ బెల్ .అందజేత.

**కాలువ శ్రీరాంపూర్ మే 5 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో గల. శ్రీ విశ్వేశ్వర. శివాలయానికి. బ్రెన్ హార్డ్ ఎంప్లాయిస్ గ్రూప్ సభ్యులు. హ్యాపీ బెలూన్ . అందజేశారు. వారిని సర్పంచ్ బూసి సదాశివరెడ్డి. తో పాటు ఆలయ వైస్ చైర్మన్ బసవత్తుల. జ్ఞానేంద్ర చారి. కమిటీ సభ్యులు. తాడిశెట్టి ప్రభాకర్. గందు శంకర్. వద్లకొండ సాయిలు, జక్క రాజు. వద్లకొండ రాజేంద్రప్రసాద్ .గడబోయిన రాజేందర్ .కంది రవి. మనోహర్ రెడ్డి. ఓరెమ్ రాకేష్లు. గ్రామస్తులు. అభినందించారు.

